
తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

తెలంగాణ **జీవగడ్డ**

ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక



విలేకరులు కావలెను
తెలంగాణ జీవగడ్డ పేపర్, చానల్‌లో పనిచేయుటకు జిల్లా స్టాఫర్స్, ఆర్సీలు, మండల రిపోర్టర్స్ కావలెను. ఆసక్తి గలవారు వెంటనే కాల్ చేయండి 79936 13224



ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , శనివారం 21-02-2026 సంపుటి :02 సంచిక : 134 పేజీలు :04 వెల : 3.00


# సర్‌కు ఏర్పాట్లు పూర్తి చేయండి

*తెలంగాణ సహా 22 రాష్ట్రాలకు ఈసీ ఆదేశం*

న్యూఢిల్లీ: సాధ్యమైనంత త్వరితంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్)కు సంబంధించిన సన్నాహక పనులను పూర్తి చేయాలని 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఆదేశించింది.తదుపరి దశ సర్ ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది.ఈ కార్యక్రమం పూర్తయితే అన్ని రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలలో సర్ ప్రక్రియ పూర్తయినట్లే.తెలంగాణ, ఏపీ సహా వివిధ రాష్ట్రాలు,యూటీలు సిద్ధంగా ఉండాలని ఆదేశించినట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది.



# అస్వస్థత


**మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి**

**ఆసుపత్రికి తరలింపు**

# రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం
# కుదేలైన తెలంగాణ రాష్ట్ర ఖజానా?

రెవెన్యూ రాబడుల్లో భారీ పతనం
2025-26లో అంచనా
2.29 లక్షల కోట్లు
జనవరినాటికి వచ్చింది
1.38 లక్షల కోట్లే
అప్పుల ఊబిలో
కూరుకుపోతున్న రాష్ట్రం
కాగ్ జనవరి నివేదిక
గణాంకాల్లో వెల్లడి

2 లో




# ఇందులో డబ్బా కొట్టుకోవడానికి ఏముంది



**కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడూ అధికార పార్టీకే అనుకూలంగా ఉంటాయి.పనులు కావాలి కాబట్టి సర్పంచ్,మున్సిపల్, ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో అత్యధిక శాతం అధికార పార్టీకే ప్రజలు ఓటు వేస్తారు ఇందులో డబ్బా కొట్టుకోవడానికి ఏముంది

# బెంగాల్ ఎస్ఐఆర్‌పై సుప్రీం సంచలన ఆదేశాలు



2 లో

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు

రాబోయే గ్రేటర్ ఎన్నికలలో ప్రతి డివిజన్ లో పోటీ చేస్తాం
అన్ని వర్గాల్లో ఉన్న వెనకబడిన తరగతుల వారికి ప్రాధాన్యత
టీఆర్పీ వరంగల్, హన్మకొండ సీటీస్ అధ్యక్షుడు ఐనవోలు మల్లిఖార్జున శర్మ




2




హైదరాబాద్, ఫిబ్రవరి 20 :

రాష్ట్రం ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్నదా? తెలంగాణ రాష్ట్ర ఖజానా కుదేలైందా? 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో వేసిన అంచనాలను అందుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందా తాజా గణాంకాలను పరిశీలిస్తే అవును అనే సమాధానమే వస్తుంది. జనవరికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కాగ్‌కు సమర్పించిన నివేదిక రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కండ్లకు కడుతున్నది.

తెలంగాణ
# జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక

జనరల్ న్యూస్

శనివారం
21.02.2026



## బ్యాడ్మింటన్‌లో వరంగల్ ఏసీపీల జోడీకి స్వర్ణం



**తెలంగాణ జీవగడ్డ, హన్మకొండ**

సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా జరుగుతున్న నాలుగవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ అధికారులు సత్తా చాటారు. 55 ఏళ్ల గెజిటెడ్ అధికారుల బ్యాడ్మింటన్ విభాగంలో వరంగల్ కమిషన రేట్‌కు చెందిన ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్ జోడీ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. కోర్టులో పదునైన ఆటతీరుతో ప్రత్యర్థులను చిత్తు చేసి ప్రథమ స్థానంలో నిలిచారు.

## అమెరికా ఆధ్వర్యంలోని కీలక కూటమిలో భారత్ చేరిక

ఇంటర్నెట్ డెస్క్: రేర్ ఎర్త్ ఖనిజాల సరఫరా వ్యవస్థల భద్రత, కృత్రిమ మేధ అభివృద్ధి కోసం అమెరికా సారథ్యంలో ప్రారంభమైన ప్యాక్స్ సిలికా కూటమిలో శుక్రవారం భారత్ అధికారికంగా చేరింది.15 రకాల లాంథనైడ్స్, స్కాండియమ్, యిట్రియమ్ ఖనిజాలను రేర్ ఎర్త్ ఖనిజాలని పిలుస్తారు. సెమీకండక్టర్, కృత్రిమ మేధ రంగాలకు ఈ ఖనిజాలు అత్యంత కీలకం. అధిక ఖర్చుతో కూడుకున్న సంక్లిష్టమైన ప్రక్రియలతో వీటిని వెలికి తీస్తారు. ఈ ఖనిజాలపై చైనా అధిపత్యాన్ని సవాలు చేసేందుకు అమెరికా ప్యాక్స్ సిలికా కూటమిని ప్రారంభించింది. ప్రస్తుతం జరుగుతున్న ఏఐ సమ్మిట్‌లో భారత్ ఈ కూటమిలో చేరింది.ఈ సందర్భంగా కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి స్పందించారు. భారత ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ రంగాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ రెండు రంగాలకు సంబంధించి పూర్తిస్థాయి వ్యవస్థ దేశంలో అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్యానించారు. ఈ దిశగా ప్యాక్స్ సిలికా కూటమి ఉపకరిస్తుందని చెప్పారు. ఇది యువతకు ఎంతో లాభిస్తుందని అన్నారు.ఇది భారత్, అమెరికా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యమని అమెరికా రాయబారి సెర్గియో గోర్ వ్యాఖ్యానించారు. ఈ కూటమిలో భారత్ చేరిక ఒక వ్యూహాత్మక అవసరమని కూడా పేర్కొన్నారు. ఖనిజాల ప్రాసెసింగ్ రంగంలో భారత్ మంచి పురోగతి సాధిస్తోందని, ఇక్కడి ఇంజనీరింగ్ నిపుణుల ప్రతిభ అద్భుతమని కొనియాడారు. టెక్నాలజీ రంగంలో భారత్-అమెరికాల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఇది ఉపకరిస్తుందని అన్నారు. అమెరికాతో పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందానికి తుది రూపు ఇచ్చేందుకు భారత్ ప్రయత్నిస్తున్న తరుణంలోనే ప్యాక్స్ సిలికా కూటమిలో చేరడంపై అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం రేర్ ఎర్త్ ఖనిజాల నిల్వలు అత్యధికంగా ఉన్న దేశాల్లో చైనా మొదటి స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా వీటి వెలికితీత కార్యకలాపాల్లో 90 శాతం చైనాలో జరుగుతున్నాయి.




# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు

**రాబోయే గ్రేటర్ ఎన్నికలలో ప్రతి డివిజన్ లో పోటీ చేస్తాం**
**అన్ని వర్గాల్లో ఉన్న వెనకబడిన తరగతుల వారికి ప్రాధాన్యత**
**టీఆర్పీ వరంగల్, హన్మకొండ సీటీస్**
**అధ్యక్షుడు ఐనవోలు మల్లిఖార్జున శర్మ**

**తెలంగాణ జీవగడ్డ, ఖాజీపేట**




తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు త్వరలో గ్రేటర్ వరంగల్, హన్మకొండ ట్రై సిటీస్ పూర్తి కమిటీ, డివిజన్ల వారిగా అన్నీ డివిజన్ అధ్యక్షులను ప్రకటించడం జరుగుతుందని గ్రేటర్ ట్రై సిటీస్ టీఆర్పీ అధ్యక్షుడు ఐనవోలు మల్లిఖార్జున శాస్త్రి తెలియజేశారు.ఖాజీపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 20 డివిజన్ల అధ్యక్షుల పేర్లను రాష్ట్ర అధ్యక్షుడుకి పంపించడం జరిగిందని ,పార్టీ పెట్టిన కొద్ది రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల్లో రెండు ప్రధాన పార్టీ లకు గట్టి పోటీ ఇచ్చి జమ్మికుంట లో ఒక్కరు గెలిచారని ,రెండు మున్సిపల్ ఏరియా లలో హంగ్ ఏర్పడడానికి పార్టీ అభ్యర్థులు కారణం అయినందుకు ప్రజలకు పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే వరంగల్ గ్రేటర్ ఎన్నికల్లో అన్ని డివిజన్లలో మా పార్టీ అభ్యర్థులు ఇప్పటికే ఉత్సాహంగా పోటీ చేయడానికి ఎదురు చూస్తున్నారని ,చాలా మంది యువకులు పార్టీ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని ,ఇరు పార్టీలకు గట్టి పోటీ ఇస్తామన్న నమ్మకం తమ పార్టీ అభ్యర్థులకు వుందని, ఎన్నికల్లో డబ్బు పెట్టకుండా డబ్బులు లేనివారు ప్రజలతో సన్నిహితంగా ఉండి, అట్టడుగు బడుగు బలహీన వర్గాల యువతకు ప్రాధాన్యత ఇస్తూ, ఎన్నికల్లో పోటీకి నిలబెడతామని అన్నారు. ట్రై సిటీస్ కార్యదర్శి ముడారి రమేశ్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధి లోని డివిజన్ల విస్తరణ పరిధుల కేటాయింపులు అస్తవ్యస్తంగా క్రమపద్ధతిలో లేకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,ఈ కారణంగా ప్రజలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని, సామాజిక న్యాయం సమన్యాయం ఎవరి వాటా వారిది అనే నినాదం తో ముందుకు వెళ్తున్నామని, అన్ని కులాలలోని అసలుసిసలైన వెనుకబడిన వర్గాల మహిళలకు, యువతకు ప్రాధాన్యత ఇవ్వడం టీఆర్పీ లక్ష్యం అని తేల్చి చెప్పారు, అధికార ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందకుండా చేస్తున్నారని,టీఆర్పీ పార్టీ పేదల కోసం వెనుకబడిన వర్గాల కోసం పుట్టిన పార్టీ అని ఈ పార్టీ లో ఎవరైనా స్వచ్ఛందంగా చేరడానికి ఆహ్వానం పలుకుతుందని ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని , ప్రజలకు ఇబ్బంది కలిగించేవారి మీద టీఆర్పీ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యం లో ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నిర్మాణం జరుగుతుందని తెలిపారు.టీఆర్పీ పార్టీ లో చేరిన వారిలో గజవెల్లి రమేశ్, విజయ్ కుమార్,వెంకటేష్, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

---

# రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం-కుదేలైన తెలంగాణ రాష్ట్ర ఖజానా?

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : రాష్ట్రం ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్నదా? తెలంగాణ రాష్ట్ర ఖజానా కుదేలైందా? 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో వేసిన అంచనాలను అందుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందా తాజా గణాంకాలను పరిశీలిస్తే అవును అనే సమాధానమే వస్తుంది. జనవరికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కాగ్‌కు సమర్పించిన నివేదిక రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కండ్లకు కడుతున్నది. 2025-26 ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో 40 రోజుల సమయం కూడా లేని తరుణంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని నివేదిక స్పష్టం చేస్తున్నది. కొవిడ్ కాలం నాటి దారుణ గణాంకాలు నమోదవుతుండటం కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని నిపుణులు మండిపడుతున్నారు. మందగించిన ఆదాయ వృద్ధి, పెరిగిన ఆర్థిక లోటు, అప్పులపై మితిమీరి ఆధారపడటం తప్ప రెండేండ్లకు పైబడిన కాంగ్రెస్ పాలనలో సాధించిందేమిటని ప్రశ్నిస్తున్నారు. వచ్చింది 60 శాతమే..2025-26 బడ్జెట్ గణాంకాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.29 లక్షల కోట్ల మేర రెవెన్యూ రాబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ.. కాగ్ లెక్కల ప్రకారం జనవరి నాటికి రూ.1.38 లక్షల కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ఇది అంచనాలో కేవలం 60.23%. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా రెండు నెలలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఆర్థిక సంవత్సరంలో 85 శాతం కాలం గడిచిపోయింది. అయినా ప్రభుత్వం సాధించిన ఆదాయం కేవలం 60 శాతమే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి 2023-24లో నమోదైన 63.2 శాతం కన్నా గణనీయంగా తగ్గడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన ప్రభావం కరోనా స్థాయిలో రాష్ట్ర ఖజానాపై పడిందని చెప్పడానికి కాగ్ నివేదికలే నిదర్శనం. గత ఐదేండ్ల రెవెన్యూ రాబడులను పరిశీలిస్తే.. 2021-22 ఆర్థిక సంవత్సరంలో మాత్రమే జనవరి నాటికి అత్యల్పంగా 55.80 శాతం ఖజానాకు చేరింది. ఆ ఏడాది కొవిడ్ ప్రభావంతో రాబడి తగ్గింది. ఆ తర్వాత కాంగ్రెస్ పాలనలోనే మళ్లీ రాబడులు పడిపోయాయి. 2024-25లో 55.96 శాతమే రాబడులు రాగా, ఈ ఏడాది 60.23 శాతం మాత్రమే వచ్చింది.పడిపోయిన పన్ను ఆదాయంఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర పన్ను రాబడి లక్ష్యం రూ.1.75 లక్షల కోట్లుగా ప్రభుత్వం పేర్కొన్నది. కానీ జనవరి నాటికి రూ.1.26 లక్షల కోట్లు మాత్రమే వచ్చినట్టు కాగ్ నివేదిక స్పష్టం చేస్తున్నది. ఇది అంచనాల్లో 72శాతం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర సొంత పన్నుల రాబడి ఏటికేడు రాకెట్ వేగంతో వృద్ధి సాధించింది. 2021-22లో బడ్జెట్ అంచనాల్లో జనవరి నాటికి ట్యాక్స్ రెవెన్యూ 79.87 శాతం, అలాగే 2022-23లో 80.72 శాతం, 2023-24లో 72.42 శాతం వసూలైంది. కానీ కానీ కాంగ్రెస్ పాలనలో పన్నుల రాబడి తగ్గిపోతున్నది. గడిచిన రెండేండ్ల గణాంకాలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. 2024-25లో 68.60 శాతం, 2025-26లో 72.04 శాతం మాత్రమే నమోదైందని కాగ్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.ఆదాయ వనరులు తీసికట్టుకేసీఆర్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ రెండేండ్లపాలనలో ఆదాయ వనరుల పరిస్థితి రోజురోజుకూ తీసికట్టుగా మారింది. జనవరి నాటికి పన్నేతర ఆదాయం 24.87 శాతమే వచ్చింది. కేంద్రం నుంచి అందే గ్రాంట్లు కూడా కేవలం 18.49 శాతం వద్దే నిలిచిపోయాయి. జీఎస్టీ ఆదాయం 73.15 శాతం వసూళ్లతో కొంత ఊరటనిచ్చింది. ఎక్సైజ్ సుంకం 69 శాతం, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయం 64.68 శాతంతో లక్ష్యానికి ఆమడ దూరంలోనే ఉన్నాయి. ఇవన్నీ 2024-25 కంటే కొంచెం మెరుగ్గా కనిపిస్తున్నా.. కేసీఆర్ పాలనతో పోల్చితే వెనుకబడి ఉన్నాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రెవెన్యూ మిగులు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశించినప్పటికీ, అందుకు విరుద్ధంగా లోటు పెరిగిపోతున్నది. ప్రభుత్వం ఈ ఏడాది రూ.2,738 కోట్ల రెవెన్యూ మిగులు ఉంటుందని ఆశించగా, జనవరి నాటికి పరిస్థితి తారుమారై రూ. 10,566 కోట్ల లోటు నమోదైంది. మరోవైపు, రెవెన్యూ వ్యయం (జీతాలు, పెన్షన్లు, వడ్డీలు, సబ్సిడీలు) ఇప్పటికే రూ.1.48 లక్షల కోట్లకు (65.62 శాతం) చేరింది.

## మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అస్వస్థత

# ఆసుపత్రికి తరలింపు



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన్ను హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. జీవన్ రెడ్డికి ఫుడ్ పాయిజన్ కావడంతో శుక్రవారం తెల్లవారుజాము నుంచే ఆయన తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని.. అందువల్లే ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు వివరించారు.మరోవైపు మున్సిపల్ ఎన్నికల నుంచి వాటి ఫలితాలతో పాటు ఛైర్మన్ ఎన్నిక వరకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారని ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు గుర్తు చేసుకుంటున్నారు. సమయానికి ఆహారం తీసుకోకపోవడం.. వాతావరణ పరిస్థితుల మార్పు తదితర కారణాల వల్ల ఆయన అనారోగ్యానికి గురయ్యారని కార్యకర్తలు పేర్కొంటున్నారు.ఇక.. రాష్ట్రంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా జగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. అయితే మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి ఎంపికపై ఎమ్మెల్యే సంజయ్ వర్గం, జీవన్ రెడ్డి వర్గాల మధ్య వివాదం నెలకొంది. దీంతో పార్టీ అధిష్ఠానం రంగంలోకి దిగి.. సంజయ్ వర్గానికి ఛైర్మన్ పదవి, జీవన్ రెడ్డి వర్గానికి వైస్ ఛైర్మన్ పదవి కేటాయించిన విషయం విదితమే.

## బెంగాల్ ఎస్ఐఆర్‌పై

# సుప్రీం సంచలన ఆదేశాలు



న్యాయాధికారుల నియామకానికి ఆదేశం

న్యూఢిల్లీ: ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్వ నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ ప్రక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు (ాబజూతీవఎవ జశీబతీ) శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది.రాజ్యాంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ ప్రక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా

# హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం

ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు..న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు.టీ20 ప్రపంచ కప్2028: అర్హత సాధించిన బంగ్లాదేశ్‌సాక్షి మీడియాకు డిప్యూటీ స్పీకర్ రఘురామ లీగల్ నోటీసులుదారుణం.. బాలికపై సామూహిక అత్యాచారం.. ఏఐ సమ్మిట్‌లో పాల్గొన్న సీఎం..ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ(శుక్రవారం) పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు.భారత్ అలాంటి తప్పిదం చేయొద్దు..ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు.హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్..ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలి..స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.భారత్ నాయకత్వం వహించాలి..సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించిన బంగ్లాదేశ్

స్పోర్ట్స్ డెస్క్: ఏసీసీ మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ లో బంగ్లాదేశ్-ఏ జట్టు పాకిస్థాన్-ఏ జట్టును చిత్తుగా ఓడించింది. ఇవాళ(శుక్రవారం)బ్యాంకాక్ వేదికగా బంగ్లాదేశ్, పాకిస్థాన్ మధ్య సెమీ ఫైనల్-2 జరిగింది. ఈ మ్యాచ్ లో 54 పరుగుల తేడాతో గెలిచిన బంగ్లాదేశ్ ఫైనల్‌కు చేరింది. తుదిపోరులో భారత-ఏ జట్టుతో బంగ్లా జట్టు తలపడనుంది.

ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ గెలిచిన పాకిస్థాన్(ాఘఎఔర్ఘఅ) బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 110 పరుగులు చేసింది. కెప్టెన్ ఫాహీమా(40) అద్భుతంగా రాణించారు. అలానే ఇష్మా తంజీమ్12, షమీమా సుల్తానా 13, సర్మిన్ సుల్తానా 15 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో కెప్టెన్ హఫ్సా ఖలీద్ 2 వికెట్లు పడగొట్టింది. వహీదా అక్తర్, మొమినా రియాసత్, అనోషా నాసిర్, ఒమైమా సొహైల్ తలో వికెట్ సాధించారు.అనంతరం 111 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్థాన్.. బంగ్లా బౌలర్ల ధాటికి




16.4 ఓవర్లలో 56 పరుగులకే కుప్పకూలింది. సంజిద 3, ఫాహీమా 2 వికెట్లు తీసి బంగ్లా గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఫాతిమా, ఫరీహా, ఫర్జానా తలో వికెట్ సాధించారు. పాక్ ఇన్నింగ్స్‌లో షావాల్ జుల్ఫిఖర్ (14), యుస్రా ఆమిర్ (11), హఫ్సా ఖలీద్ (12) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. మరోవైపు ఇవాళే జరిగిన తొలి సెమీఫైనల్లో భారత-ఏ జట్టు శ్రీలంక-ఏపై 5 వికెట్ల తేడాతో గెలుపొంది. దీంతో భారత్-ఏ(×అనఱఝ-ూ), బంగ్లాదేశ్-ఏ జట్లు ఫిబ్రవరి 22న జరిగే ఫైనల్లో అమీతుమీ తేల్చుకుంటాయి.






# ఎక్స్ బాయ్ ఫ్రెండ్ సీక్రెట్స్ చెప్పిన మృణాల్

హిందీతో పాటు తెలుగువారికీ సుపరిచితమైన మృణాల్ ఠాకూర్  నటించిన తాజా చిత్రం 'దో దీవానే షహర్ మే' శుక్రవారం జనం ముందుకు వచ్చింది. సినిమా విడుదలకు ముందు హీరో సిద్ధాంత్ చతుర్వేది  తో కలిసి ఆమె విశేషంగా ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఆ సమయంలో మృణాల్ ఠాకూర్ చెప్పిన మాజీ బాయ్ ఫ్రెండ్ ముచ్చట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సహజంగా బాలీవుడ్ అందాల ముద్దుగుమ్మలు తాము రిలేషన్‌లో ఉన్నప్పుడు ఆ విషయాన్ని చెప్పరు కానీ బ్రేకప్ అయిన తర్వాత మాత్రం గత కాలపు ప్రేమ ముచ్చట్లను కథలు కథలుగా చెబుతుంటారు. మృణాల్ ఠాకూర్ సైతం అందుకు మినహాయింపు కాదు.తన కెరీర్ ప్రారంభంలో స్కాండినేవియన్‌కు చెందిన ఓ బాయ్ ఫ్రెండ్ ఉండేవాడని, అయితే అతనికి చాలా ఇన్ సెక్యూర్డ్ ఫీలింగ్ ఉండేదని మృణాల్ ఠాకూర్ తెలిపింది. మృణాల్ ఠాకూర్ అప్పట్లో హృతిక్ రోషన్  మూవీ 'సూపర్ 30'లో నటించింది. అలానే ఆ తర్వాత షహీద్ కపూర్ తో 'జెర్సీ'లో యాక్ట్ చేసింది. వీరిద్దరినీ చూసి తన బాయ్ ఫ్రెండ్ చాలా జెలసీ ఫీలయ్యే వాడని, వాళ్ళలాగా హ్యాండ్సమ్‌గా కనిపించడానికి బాగా వర్కౌట్స్ చేసేవాడని మృణాల్ తెలిపింది. అందులో భాగంగా ఆ బాయ్ ఫ్రెండ్ ఏకంగా పదిహేను నుండి పదిహేడు కేజీల బరువు కూడా తగ్గిపోయాడని చెప్పింది. తాను లాంగ్ డిస్టెన్స్ రిలేషన్‌లో ఉండటం వల్ల వర్క్‌పై ఫోకస్ పెట్టగలిగే దాన్నని, అది ఒక రకంగా మంచిదే అయ్యిందని ఆమె తెలిపింది. ఇన్ సెక్యూరిటీతో వర్కౌట్స్ చేసి బాగా బరువు తగ్గిన ఆ స్నేహితుడు ఆ తర్వాత వాటిని ఆపేయడంతో ఏకంగా ఇరవై కేజీల బరువు పెరిగాడని చెప్పింది. తానెప్పుడూ అతన్ని బరువు తగ్గమని చెప్పలేదని, అలానే కండలు ఉంటేనే తాను స్నేహం చేస్తానని కూడా అనలేదని మృణాల్ స్పష్టం చేసింది. ఏదేమైనా... ఇప్పుడు ఆమె జీవితం నుండి తప్పుకున్న ఆ బాయ్ ఫ్రెండ్ కారణంగా మీడియాకు మృణాల్ ఆసక్తికరమైన ముచ్చట్లు తెలిపింది.

